



RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ బుధవారం 13-03-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 70 పేజీలు : 4 వెల : రూ 2-00

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలి కి ఆర్యవైశ్యుల ప్రత్యేక ధన్యవాదాలు

కామారెడ్డి జిల్లా కామారెడ్డి మార్చి12 లోకం తీరుఆర్యవైశ్యుల చిరకాల కోరిక ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించడం చాలా సంతోషదాయకం అని వారన్నారు. గత కొన్ని సంవత్సరములుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆర్యవైశ్య సంఘాలు ఎన్నో విధాలుగా ఉద్యమాలు, పోరాటలు చేసినారు. అయినా కోరిక నెరవేరలేదు. నిజామాబాద్ సభలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం వైశ్య కార్పొరేషన్ ప్రకటించడం యావత్ తెలంగాణలో ఉన్న పేద ఆర్య వైశ్యులందరికి మేలు చేసిన ముఖ్యమంత్రికి ఆర్య వైశ్య సంఘం కామారెడ్డి జిల్లా రాజకీయ విభాగం అద్యక్షులు, మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సిఏఏ హర్షణీయం.. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్..





ఆర్మూర్ ,మార్చ్ 12(లోకంతీరు): కేంద్ర ప్రభుత్వం సోమవారం రోజు పౌరసత్వ సవరణ చట్టం (సి ఏ ఏ) ను అమలు పరుస్తూ అధికార పత్రం గెజిట్ ను విడుదల చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ... భారతీయ పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) 2016 జూలైలో పార్లమెంటు లో ప్రవేశపెట్టడం పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదం కాగానే ఈశాన్య భారతదేశంలో ఈ బిల్లుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున హింసాత్మక సంఘటనలు జరగడంతో రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొందలేకపోయిందని. కానీ 2019 డిసెంబర్ 11న మళ్లీ ఈ బిల్లును ఉభయ సభల్లో ప్రవేశపెట్టి ఆమోదం చేసుకోవడం జరిగిందని. ఈ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని ఈ బిల్లు ఈ దేశంలోకి డిసెంబర్ 31,2014 కన్నా ముందు అంటే దాదాపు 66 నుంచి 67 సంవత్సరాల క్రితం బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో మైనార్టీలుగా ఉన్నటువంటి హిందువులు, క్రైస్తవులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు, సిక్కులు తదితర మైనార్టీ వర్గాలు మెజార్టీ వర్గం అయినటువంటి ముస్లిం మతోన్మాదులచే మత పరమైనటువంటి హింసను భరించి అక్కడ ఉండలేక భారతదేశానికి వలస వచ్చి ఉంటున్నటువంటి ఆ మైనార్టీలను భారతదేశం పౌరసత్వ సవరణ చట్టం కింద వారికి భారత పౌరసత్వం ఇవ్వడం జరుగుతా ఉందని. అంతేకానీ ఇది ముస్లింలకు వ్యతిరేకం కాదని. అలా అనుకుంటే ఎప్పుడైతే పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ విడిపోయినప్పుడు ఈ దేశంలో భారత ప్రధానిగా ఇందిరా గాంధీ ఉండి బంగ్లాదేశ్ లో ఉన్నటువంటి మైనార్టీలైన హిందువులను భారతదేశంలో వచ్చి ఉండవలసిందిగా కోరడమైనదని. మరి ఆ రోజు కూడా ఇందిరాగాంధీ ముస్లింలను రమ్మని చెప్పలేదని, ఈ విషయాన్ని కాంగ్రెస్ వారు , మిగతా పార్టీల వారు గ్రహించాలన్నారు. ఆయా దేశాల్లో మెజార్టీగా ఉన్నటువంటి వ్యక్తులు మత పరమైనటువంటి ఇబ్బందులకు గురికారని, ఎవరైతే మతపరమైనటువంటి ఇబ్బందులను గురయ్యారో వారు మైనార్టీలే కాబట్టి ఆ మైనార్టీలు మాత్రమే ఈ దేశంలో వచ్చి ఉండడంతో వారికి భారత పౌరసత్వం ఇవ్వడం జరుగుతుందని. కాబట్టి ఈ యొక్క భారత పౌరసత్వ సవరణ చట్టం 2019లో పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదం పొందినప్పుడు గౌరవ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కూడా ఉండి ఈ యొక్క తీర్మానాన్ని బలపరచడం జరిగిందని వారికి కూడా భారతీయ జనతా పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని. అదేవిధంగా ఈ దేశంలో మయన్మార్ నుండి వచ్చినటువంటి ముస్లిమ్స్ రోహింగ్యాలు కానివ్వండి ఇతర దేశాల నుంచి వచ్చినటువంటి ముస్లింలను ఈ దేశంలో ఉన్నటువంటి కొన్ని రాజకీయ పక్షాలు వారిని ఓటు బ్యాంకు గా ఉపయోగించుకొని వారి పబ్బం గడుపుతా ఉన్నారని. ఇది ఎంతవరకు సమంజసమని ఇది భారతదేశానికి ప్రమాదకరమని తెలియజేస్తూ. ఈ యొక్క రాష్ట్రంలో సైతం పౌరసత్వ సవరణ చట్టం వెంటనే అమలులోకి తేవాల్సిన అవసరం ఉందని. ఈ విషయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించవలసిన అవసరం ఉందని. ఒకవేళ ఈ దేశంలోని ఏ రాష్ట్రమైన ఈ యొక్క పౌరసత్వ సవరణ చట్టం అమలు చేయదో ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి ఈ యొక్క పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేసే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఉంటుందని. కాబట్టి ఈ దేశం సురక్షితంగా ఉండాలి అనుకుంటే మరోసారి భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ గారిని బలపరచవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. ఈ సమావేశంలో బిజెపి ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్, ఉపాధ్యక్షులు దోండి ప్రకాష్, పల్లె శ్రీనివాస్ బీజేవైఎం ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కలిగోట ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి ఉదయ్ గౌడ్, ఓబీసీ మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు బాసెట్టి రాజ్ కుమార్, మరియు ఆముదాల విజయ్, గోపాల్ యాదవ్, ప్రవీణ్,సవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మార్గం గిరిజనుల జాతికి ఆదర్శం.

- సేవాలాల్ చిన్నతనం నుండే సేవా గుణం
- సేవాలాల్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు
- అయన జీవితం అందరూ ఆదర్శంగా తీసుకోవాలి
- సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్.



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మార్చి 12 లోకం తీరు లంబాడీలకు సేవాలాల్ చూపిన మార్గం ఆదర్శం స్ఫూర్తిదాయకం కావాలని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించిన సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేకంగా నిర్వహించిన భోగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మార్గంలో నడుస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథకంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎమ్మెల్యే అన్నారు. సంచార జాతులుగా తిరుగుతూ పాలకులకు బానిసలుగా వెట్టి చాకిరి గురైయిన లంబాడీలను ఐక్యం చేయడంలో సేవాలాల్ చేసిన కృషి అనితర సాధ్యమన్నారు. సంచార జీవనానికి స్వస్తి పలికేల తండాలను నివాసాలుగా ఏర్పాటు చేసుకొని బానిస బతుకులకు విముక్తి కల్పించిన మహా నేత సేవాలాల్ అని కొనియాడారు. మూడ నమ్మకాలు, అజ్ఞానం మద్యపానంపై చైతన్య పరుస్తూ లంబాడి జాతికి యుగ పురుషుడిగా ఆరాధ్యదైవంగా వెలుగొందాడన్నారు. యువత చెడు వ్యాసాలకు దూరంగా ఉండి భక్తి మార్గంలో పయనించాలన్నారు. తండాలలో సీసీ రోడ్డు, విద్యుత్, త్రాగునీరు, ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఎల్లారెడ్డి గిరిజన బాలిక సంక్షేమ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.9, 90,000/- లు మంజూరు చేశారు. అభివృద్ధితో పాటు, అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సేవలాల్ జయంతిని ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మన్నే ప్రభాకర్, జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బద్యానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పవర్ యశ్వంత్ రావు, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వివిధ మండలాల బంజారా సంఘం అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు.

కామారెడ్డి జిల్లా మార్చి 12 లోకం తీరు కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపెట్ మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడ్డి వెంకని సంజీవులు, సీనియర్ నాయకులు విఠల్ గౌడ్ తో పాటు తాండూరు ప్రాథమిక సహకార సంఘం సభ్యులు సంగయ్య, స్వరూప, రాజు, బిఆర్ఎస్ నాయకులు హనుమంత్ రెడ్డి, రాజారాం, విఠల్ , భూమయ్య, రమేష్, శ్రీనివాస్ రెడ్డి సుమారు 40 మంది కార్యకర్తలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీని విడి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, వాసురెడ్డి, భీమ్ రెడ్డి, లక్ష్మణ్ ఠాగూర్, మధు, హైమద్ గులాం హుస్సేన్, ఇమామ్, తదిరతరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ సమస్యలకు ఈనెల 17 వరకు స్పెషల్ డ్రైవ్

- ధరణి బాధితులకు ఊరట
- పెండింగ్లో ఉన్న సమస్యలపై రెవెన్యూ సిబ్బంది కసరత్తు
- రైతుల భూముల సమస్యలపై స్పెషల్ ఫోకస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 12 లోకం తీరు ధరణి దరఖాస్తుల పరిశీలన గడువును తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 17వ తేదీ వరకు పొడిగిస్తూ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ధరణి పెండింగ్ దరఖాస్తులకు సంబంధించిన స్పెషల్ డ్రైవ్ ఈ నెల 1 నుంచి 9 వరకు నిర్వహించి పరిష్కరించాలని ప్రభుత్వం గతంలో ఆదేశించడం జరిగింది. అయితే ఇప్పటి వరకు సమస్యలు పరిష్కారం కానీయెడలఇది నిర్ణయం తీసుకున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ డ్రైవ్‌లో ఇప్పటి వరకు 1.06 లక్షల దరఖాస్తులకు పైగా రెవెన్యూ బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి,సమాచారం సిద్ధం చేసినట్లు అధికారుల అంచనా. పెండింగ్ దరఖాస్తుల పరిశీలనకు తహసిల్దార్ కార్యాలయం సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా బాధ్యలను చేస్తున్నారు. ప్రస్తుతం ధరణి లో పెండింగ్ దరఖాస్తులకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తూ, భూమి కాబ్జా లో రైతు,గాని దరఖాస్తుదారుడే ఉన్నాడా.? లేదా? నిర్ధారించుకునేందుకు క్షేత్ర స్థాయి బృందాలు సర్వే చేయనున్నాయి. ధరణి పోర్టల్‌లో నుఆర్డీవోలు, తహసీల్దారులకు లాగిన్ ఆదేశాలు రాగానే పెండింగ్ దరఖాస్తుల అన్‌లైన్ వర్క్ త్వరలో ప్రారంభం అవుతుందని రెవెన్యూ ఉన్నతాధికారుల సమాచారం. మరోసారి ప్రభుత్వం ధరణి పోర్టల్ నిబంధనల పరిశీలన గడువును పెంచడం బాధితులకు కాస్త టైం కేటాయించడం ఊరట కలిగిస్తోంది.



## పాఠశాలలను సందర్శించిన డి ఈ ఓ..


మోర్తాడ్,మార్చి 12(లోకంతీరు):జిల్లా విద్యా శాఖ అధికారి దుర్గాప్రసాద్ మోర్తాడ్ మండలం లోని వివిధ పాఠశాలలను మంగళవారం సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మోర్తాడు మండల కేంద్రంలోని కేజీబీవీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల ,బాలికల ప్రాథమిక పాఠశాల, మండల విద్యా వనరుల కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ సందర్శించారు. ఈనెల 18వ తేదీ నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్న సందర్భంలో పదవ తరగతి విద్యార్థులకు , ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో మోర్తాడు మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ్య , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు , మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ కార్పొరేషన్ల ఆమోదంపై హర్షం

సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు

జాతీయ బీసీ సంఘంలో హర్షాతిరేకాలునిజామాబాద్,మార్చ్ 12(లోకంతీరు): బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజీత్ సింగ్ ఠాకూర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామడుగు బాల కిషన్, జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళీ, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, పద్మశాలి, పెరిక, లింగాయత్, మేరు, గంగ పుత్ర కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో సంబంధిత కులాలకు ఆర్థికంగా మేలు జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.



## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

కామారెడ్డి మార్చి 12 (లోకం తీరు):తెలంగాణ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ చంద్రకుమార్, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, భారతీయ విద్యార్థి మోర్చా తెలంగాణ యూనివర్సిటీ ఇంఛార్జి సూరజ్, యూనివర్సిటీ ప్రొఫెసర్, విద్యార్థి సంఘ నాయకులు విటల్ పాల్గొన్నారు.



## ఉప్పల్వాయి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

కామారెడ్డి జిల్లా కామారెడ్డి మార్చ్ 12 లోకం తీరు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి సెగ్మెంట్ రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ సహకారంతో పది లక్షల రూపాయల సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబాయి ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిప్పిరి గణేష్, ఉప్పల్వాయి గ్రామ అధ్యక్షులు వసంతరావు, ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇర్ఫాన్, గ్రామ వీడిసి అధ్యక్షులు, పీర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ నియామకం



కామారెడ్డి జిల్లా కామారెడ్డిమార్చ్12 లోకం తీరు కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రవీణ్ గౌడ్ ను నియమించడం జరిగిందని ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. అదేవిధంగారామారెడ్డి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పిప్పరి గణేష్,లను ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ మంగళవారం నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాయి ప్రసాద్, మేర రవి, కామారెడ్డి రవి గౌడ్, బిబిపేట నర్సింలు, ఉప్పల్ వై ఇర్ఫాన్, కన్నాపూర్ నర్సింలు, బిక్షపతి, సుంకి లింబాద్రి, నూరుల్లా, నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ నాయక్, పరశురాం, పీర్ సింగ్, రమేష్ యాదవ్, వసంతరావు, సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

బుధవారం 13-03-2024

## ఇటు కూడికలు... అటు తీసివేతలు

సార్వత్రిక ఎన్నికల్లో కత్తులు దూస్తున్న ఎన్డీఏ, ఇండి-కూటముల్లో పరస్పర భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఎన్డీఏలో చేరికల పర్వం కొనసాగుతుంటే, ఇండి కూటమి నుంచి ఒక్కొక్కరుగా జారుకుంటున్నారు. బిహార్ సీఎం నితీశ్ కుమార్ విపక్ష కూటమి వీడి ఎన్డీఏలో చేరడం ఆ కూటమికి శరాఘాతంగా మారింది. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీకి సీట్లు ఇచ్చే ప్రసక్తే లేదంటూ మమత బెనర్జీ బాంబు పేల్చారు. ఆమ్ ఆద్మీ పార్టీతో ఢిల్లీ సహా ఇతర రాష్ట్రాల్లో పొత్తు కుదిరినా.. పంజాబ్‌లో మాత్రం సాధ్యం కాలేదు. కమ్యూనిస్టులతో కేరళలో వైరం, బయట స్నేహం అన్నట్టుగా కాంగ్రెస్ కలహాల కాపురం సాగిస్తోంది. మొత్తంగా విపక్ష కూటమిలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఎజెండా, ప్రధాని అభ్యర్థిని ప్రకటించకపోవడం ప్రతికూలాంశాలు కాగా.. అనైక్యత, పరస్పర అపనమ్మకం కూడా ఆ కూటమిలో చాలా ఎక్కువగా కనిపిస్తోంది. మోదీని గద్దె దించడమే తమ లక్ష్యం అన్నట్టుగా వ్యవహరిస్తోంది తప్ప.. తాము గద్దెనెక్కితే ఏం చేస్తామన్నది ప్రజలకు చెప్పలేకపోతోంది. గత పదేళ్లలో ఎన్డీఏ పాలనలో దేశంలో మౌలిక వసతులతో పాటు వివిధ రంగాల్లో జరిగిన అభివృద్ధి, మెరుగుపడ్డ ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ దేశాల్లో పెరిగిన ప్రతిష్ట, పరపతి, చివరి వరుసలో ఉన్న లబ్దిదారుడి వరకు చేరుతున్న సంక్షేమం, ఉచిత రేషన్ సహా అనేకాంశాలు ఆ కూటమికి బలాలుగా మారాయి. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం వంటి చర్యలతో ఇచ్చిన హామీలను ఎలాగైనా సరే అమలు చేస్తుందన్న నమ్మకాన్ని పెంచాయి. దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకోగలదు అన్న విశ్వాసాన్ని కల్గించాయి. దీంతో మళ్లీ ఈసారి గెలిచేది బీజేపీయేనన్న భావన దేశవ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీల్లో పెరిగింది. అందుకే అన్ని పార్టీల చూపు ఆ వైపే ఉంది.ఐదేళ్ల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ దేశవ్యాప్తంగా సొంతంగానే 303 సీట్లు సాధించింది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో కూడిన భారతదేశ దక్షిణ ప్రాంతంలో మొత్తం 129 సీట్లు ఉన్నాయి. వీటిలో కర్ణాటక, తెలంగాణలో మినహా మరెక్కడా బీజేపీ గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అసలు ఖాతాయే తెరవలేదు. ఈ రాష్ట్రాల్లో బీజేపీ సంస్థాగతంగా బలంగా లేకపోవడంతో ఘోర పరాజయం చవిచూడాల్సి వచ్చింది. ఈ ఐదేళ్లలో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి కాస్త మెరుగుపడినప్పటికీ.. ఒంటరిగా పోటీ చేసి గెలుపొందే బలం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పరిస్థితిలో మార్పు లేదు. బిహార్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో బీజేపీ బలంగానే ఉన్నప్పటికీ.. వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుపొందాలంటే సొంత బలం మాత్రమే సరిపోదని కాషాయదళం భావిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్న పార్టీలతో పొత్తుల ద్వారా ప్రయోజనం పొందవచ్చని, సొంతంగా కొన్ని సీట్లతో పాటు మిత్రపక్షానికి వచ్చే సీట్లు ఎన్డీఏ కూటమికి అదనపు బలాన్ని ఇస్తాయని కమలనాథులు అంచనా వేస్తున్నారు. అంతేకాదు.. తమ పాతమిత్రులను ప్రత్యర్థి వర్గంలో ఉంచడం వల్ల నష్టమే తప్ప లాభం లేదని కూడా భావిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో అప్నాదళ్, రాష్ట్రీయ లోక్‌దళ్ వంటి పార్టీలకు కొన్ని సామాజికవర్గాల్లో మద్దతు ఉంది. అయితే కేవలం వారి మద్దతుతోనే ఎన్నికల్లో గెలుపొందడం సాధ్యం కాదు. అందుకే ఆ పార్టీ బీజేపీతో కలిసి నడిస్తే.. ఒకట్రెండు సీట్లు, వాటిని గెలిపించుకుంటే కేంద్ర మంత్రివర్గంలో చోటు లభిస్తోంది. ఈ చిన్న పార్టీని కలుపుకోవడం వల్ల కనీసం 2-3 శాతం ఓట్లు బీజేపీకి కూడా అదనంగా వచ్చి చేరుతున్నాయి. స్వల్ప తేడాతో విజయం తారుమారయ్యే పరిస్థితుల్లో ఒక్క ఓటు కూడా కీలకమే. 2019 సార్వత్రిక ఎన్నికల్లో యూపీలో బీజేపీ స్కోర్ తగ్గడం ఆర్ఎల్డీ పాత్ర ఉంది. రాష్ట్రం మొత్తం జనాభాలో జాట్ల సంఖ్య కేవలం 3 శాతమే అయినప్పటికీ.. పశ్చిమ యూపీలోని 6 జిల్లాల్లో వారి జనాభా 10 శాతం వరకు ఉంది. జాట్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న పశ్చిమ యూపీలోనే బీజేపీ సీట్లు కోల్పోయింది. అందుకే చిన్న పార్టీలనైనా సరే బీజేపీ కలుపుకుంటూ మందుకు సాగుతోంది. మిషన్ 400 ప్లస్ సాధనలో ఈ పార్టీలతో దోస్తీ అవసరమేనని కమలనాథులు భావించారు.సాధారణం గా ఏ రాజకీయ పార్టీ అయినా ఇతరులతో కలిసి అధికారంలో భాగం పంచుకోవడం కంటే సొంతంగా బలపడి గెలుపొందాలని చూస్తుంది. ఇందుకు భారతీయ జనతా పార్టీ కూడా మినహాయింపు కాదు. ఈ దిశగా ఆ పార్టీ చేసిన ప్రయత్నాలు కొన్ని చోట్ల ఫలించినా.. మరికొన్ని చోట్ల ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. మహారాష్ట్రలో చిరకాల మిత్రపక్షం శివసేనతో కలిసి సాగించిన ప్రయాణంలో ఆ రాష్ట్రంలో ఒకప్పుడు శివసేన పెద్దన్న పాత్ర పోషిస్తే.. ఆ పార్టీ సర్దుబాటు చేసిన సీట్లలో బీజేపీ పోటీ చేసేది. కాలక్రమంలో బీజేపీ సొంతంగా బలపడేకొద్దీ శివసేనతో విబేధాలు పెరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో చెరిసగం సీట్లలో పోటీ చేసినప్పుడు బీజేపీ ఎక్కువ సీట్లలో గెలుపొంది, శివసేన తక్కువ సీట్లకు పరిమితం కావడంతో ఈ అంతరం మరింత పెరిగింది. చివరకు పొత్తు ధర్మాన్ని కాదని శివసేన ప్రతిపక్షాలతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ఆ శివసేన చీల్చి బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోవడం అందరికీ తెలిసిన విషయాలే. ఈ ఘటనల తర్వాత బీజేపీ ఆ రాష్ట్రంలో పెద్దన్న పాత్రకు ఎదిగింది. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మూడింట రెండొంతుల సీట్లు బీజేపీ పోటీ చేస్తుండగా.. మిగతా స్థానాల్లో శివసేన, ఎన్సీపీ చీలిక వర్గాలు పోటీ చేసేలా సర్దుబాటు ఒప్పందం కుదిరింది.

# పది పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



- కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 లోకం తీరుపదవ తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ప్రశాంతంగా రాయడానికి భరోసా కల్పించాలని నిర్దిష్టమైన ప్రణాళికలతో పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ కు తావులేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలనిఅన్నారు. . మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు ఉదయం. 9. 30 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు కొనసాగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణపై మంగళవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11,962 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 62 కేంద్రాలు ఏర్పాటు చేసి సి.సి.కెమెరా నిఘాలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహిచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వంద శాతం డ్యూయల్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎటువంటి మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ కు తావివ్వకుండా చూసేలా ఇన్విజిలేటర్లకు తగు ఆదేశాలివ్వాలని చీఫ్ సూపరింటెండెంట్లకు , డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. విద్యార్థులు హాల్ టికెట్ , పరీక్ష ప్యాడ్ తో పరీక్షా సమయాణానికి ఒక గంట ముందుగ్గా చేరుకోవాలని, ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతించబడరని స్పష్టం చేశారు, పరీక్షా హాల్లోకి . ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతించబడవని కూడా స్పష్టం చేశారు.పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్సు సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, , పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ కేంద్రాలు, మూసి వేయించాలని జవాబు పత్రాలను పకడ్బందీగా తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో డీఈఓ రాజు, పరీక్షల సహాయ కమిషనర్ లింగం, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర, డిఎమ్ అండ్ ఎచ్ ఓ లక్ష్మణ్ సింగ్, పొలిసు, రెవిన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా లో రోజు రోజుకు ఖాళీ అవుతున్న బిఆర్ఎస్ పార్టీ

- బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు అతిమముల రమేష్ గుప్తా
- కష్టపడ్డ ఉద్యమకారులను పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీ అని ఆవేదన..?
- బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా యోచనలో ఉన్నట్లు సమాచారం..?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 లోకం తీరు కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోజురోజుకు తగ్గుముఖం పడుతున్న టిఆర్ఎస్ పార్టీ ఆ పార్టీ క్యాడర్ నేతలను అసంతృప్తి? కేటీఆర్ సభలో ప్రసంగంలో తిరుమల్ రెడ్డి ప్రసంగిస్తూ లోకల్ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్పు గంప గోవర్ధన్ పేరు ప్రస్తావించలేదని టిఆర్ఎస్ నాయకుల ఆవేదలతో వాగ్వాదానికి దిగారు? ఇంతలో కేటీఆర్ కల్పించుకొని ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తన అనుచరులను సద్దుమణిగించారు. ఇదే తరహాలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ సీనియర్ నాయకుడి అవమానం పరిచిన బిఆర్ఎస్ పార్టీ దీనికి ముఖ్య కారణం బి ఆర్ఎస్ పార్టీ వ్యవస్థ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కామారెడ్డిలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తో సహా పలువురు బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు ఉద్యమకారులను అణిచివేసిన ఘటన వెలుగులోకి వచ్చిన విషయం విధితమే.కామారెడ్డి నియోజకవవర్గం ఉద్యమాల గడ్డ కామారెడ్డి లో నాడు టి.ఆర్.ఎస్ నేడు బి.ఆర్.ఎస్ 2001 నుండి 2024 వరకు అలుపెరగకుండా సేవచేసిన వారికి ఎలాంటి గుర్తింపు లేకపోవడంతో మొన్న జరిగిన ఎలక్షన్లలో బి.ఆర్.ఎస్ ఓటమితో మనస్థాపానికి గురై అధిష్టానం ఇప్పటికి కూడా పసిగట్టలేక పోతుంది. అనే ఉద్దేశ్యంతో పార్టీమరలనే ఆలోచనలో ఉన్నట్టు పత్రిక ముకంగా తను వేదన వ్యక్తంచేశారు.త్వరలోనే తన అనుచరులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని



తెలిపారు.బిఆర్ఎస్ నాయకుల అసంతృప్తి కారణం..?కామారెడ్డిలో మాజీ సీఎం కేసీఆర్ ని పథకం ప్రకారం ఇక్కడి నుంచి పోటీ చేయించి ఊడగొట్టిన ఘనత బీఆర్ఎస్ కామారెడ్డి నియోజకవర్గం కోర్ కమిటీ ఇప్పుడు ఎంపీ కాండేట్ ఎవరు అయినా కామారెడ్డి వారికి డబ్బు అప్పచెపితే వారి పని అంతే సంగతులు. ఎన్నిసార్లు కేటీఆర్ కి నాకు ఐదు నిమిషాల టైం ఇవ్వండి అని అడిగిన పట్టించుకోలేదు 23 సంవత్సరాల నా జీవితం కంపెనీ అలుపెరుగని పోరాటం ఫలితం లేకుండా పోయిందని వాపోయారు.బిఆర్ఎస్ ను నమ్ముకొని ఇన్ని రోజులు పనిచేశా ఉద్యమకారులకు సరైన గౌరవం ఇవ్వలేక పోయారు అందుకే నా రాజీనామా. అని పత్రిక సమావేశంగా తెలిపారు.

# ఎన్నికల నిర్వహణకు అన్నివిధాలా సన్నద్ధం కావాలి

## రాష్ట ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్






నిజామాబాద్, మార్చి 12 (లోకంతీరు): పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఏ క్షణంలోనైనా షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నందున ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని, ఎన్నికల ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఎన్నికల నిర్వహణ అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, వాటి సత్వర పరిష్కారం, 18 - 19 వయస్సు కలిగిన యువతచే ఓటరు జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు చేయించడం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, మోడల్ పీ.ఎస్ ల ఏర్పాటు, మృతి చెందిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్, భద్రతాపరమైన ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షిస్తూ, జిల్లా ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గత ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెక్టోరల్ అధికారులచే సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించాలని, వాటి వివరాలను సకాలంలో పంపించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఇప్పటికే నియమించినట్లైతే శనివారం మొదటి ర్యాండమైజేషన్ జరపాలని, ఈ.వీ.ఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా ఒకే రోజున, ఒకే సమయంలో అన్ని జిల్లాలలో చేపట్టాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని, తమకు పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పించలేదని ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం కల్పించవద్దని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, నోడల్ అధికారి సురేష్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, శ్రీరాం దత్తు, భుజంగరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయండిపి.డి.ఎస్.యూ

నిజామాబాద్ ,మార్చ్ 12(లోకంతీరు):కామ్రేడ్ భగత్ సింగ్ 93 వ వర్ధంతి సభలను ఈ నెల 15 నుండి 31 వ జరపాలని పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్



పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటి లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ అకునూరి మురళి , విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మరియు ప్రొఫెసర్స్ చేతుల మీదుగా భగత్ సింగ్ వర్ధంతి సభల పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు పి. మహేష్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఫాసిజం పెరిగిపోయిందని, విద్యను మొత్తం కాషాయీకరించాలనే నేపథ్యంలో నూతన విద్యా విధానం 2020 తీసుకువచ్చారని , దేశంలో నిరుద్యోగ పెరిగిపోయిందని , మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఉద్యోగాలు భర్తీ చేయటం లేదని , ప్రశ్నించే గొంతులపై ఉప చట్టాలను ప్రయోగిస్తూన్నారని , ఎన్నికల నేపథ్యంలో నేడు సిఏఏ తీసుకువచ్చారని , కావున మోడీ మతోన్మాద వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేయాలని .ఈనెల 15 నుంచి 31 వరకు భగత్ సింగ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఆర్.గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ప్రిన్స్ , యూనివర్సిటీ నాయకులు దేవిక,రవీందర్,అక్షయ్,మోహిత్ ,లహరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అంటే అబల కాదు సబల..!

- దేశభివృద్ధికి మహిళలు వెన్నెముక లాంటివారు
- చాయ్ అమ్మే ఆడపడుచు కు సన్మానం
- న్యాయమూర్తి ఎస్ ఎన్. శ్రీదేవి





- కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 లోకం తీరు కుటుంబం సమాజంతో పాటు దేశాభివృద్ధి లో మహిళలు వెన్నెముక లాంటి వారని జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వారిని పురుషులతో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళ వారోత్సవాల్లో భాగంగా కోర్టు ఆవరణ సమీపంలో గత 20 ఏళ్లుగా టీ దుకాణం నిర్వహిస్తూ నలుగురి సంతానాన్ని పెంచి పోషించిన శారద అనే మహిళను జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ఛైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కామారెడ్డి మంగళవారం సన్మానించారు. ఒంటరిగా ఉంటూనే ఏమాత్రం ధైర్యాన్ని కోల్పోకుండా తన స్వశక్తితో కుటుంబ భాద్యతలను సక్రమంగా ముందుకు సాగిస్తున్న ఆమెను న్యాయమూర్తి అభినందించారు. ఆమెకు మరింత ధైర్యాన్ని కల్పించి బహుమతి ఇచ్చారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సమాజంలో మహిళలపై వివక్ష అనేక అనర్థాలకు దారితీస్తుంది అన్నారు. ఉన్నత ఆలోచనలు, ఆరోగ్యవంతమైన సమాజం మహిళ ద్వారానే సాధ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ అధికార సంస్థ సూపరింటెండెంట్ వంచ చంద్రరెడ్డి, ఖాన్, శ్రావణ్, పోలీస్ లైసెన్ అధికారులు విట్టల్, హన్మండ్లు పాల్గొన్నారు.

# నేడు రామాయణ గ్రంథకర్త ఆతుకూరి మొల్ల జయంతి




భీంగల్ ప్రతినిధి(లోకం తీరు): తెలుగులో మొల్ల రామాయణం గా ప్రసిద్ధి చెందిన రామాయణాన్ని వ్రాసిన 16 వ శతాబ్దానికి చెందిన సుప్రసిద్ధ తెలుగు కవయిత్రి కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన ఆతుకూరి మొల్ల జయంతి ని పురస్కరించుకొని మంగళవారం భీంగల్ లో మీడియాతో ప్రముఖ కవి, రచయిత, కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్ మాట్లాడారు. శ్రీకృష్ణదేవరాయల కాలానికి చెందిన కవయిత్రి. మొల్ల రచనా శైలి సరళ మైందని, రమణీయ మైందని అన్నారు. మొల్ల కులా వంశ సంజాత. ఇంటిపేరు ఆతుకూరి వారు. కులాన్ని బట్టి కుమ్మరి మొల్ల అని వ్యవహరించబడుచున్నది. మొల్ల ఆజన్మ బ్రహ్మచారిణి. మొల్ల రామాయణం ఆరు కాండాలలో 871 పద్యాలతో కూడుకొని ఉంది. రామాయణ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో రాసిందని ప్రతీతి. తనకు శాస్త్రీయమైన కవిత్వ జ్ఞానం లేదనీ, భగవద్ద త్తమైన ప్రసాదం వల్లనే కవిత్వం రాశానని మొల్ల పలు సందర్భాల్లో పేర్కొన్నదని కంకణాల రాజేశ్వర్ అన్నారు. 2017లో భారత ప్రభుత్వం మొల్ల జ్ఞాపకార్థం తపాలా బిళ్ళను విడుదల చేసిందనిపేర్కొన్నారు...

# ఇంటర్ పరీక్షల్లో 26 మంది పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు....

## 497 మంది గైర్ హజర్

నిజామాబాద్,మార్చ్12(లోకంతీరు):మంగళవారం జరిగిన రెండవ సంవత్సరం అర్థశాస్త్రం, భౌతిక శాస్త్రం పరీక్షల్లో జిల్లాలో ఒక రోజే 26 మంది పై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా, 497 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్ హాజరు అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ తెలియజేశారు. నిజామాబాద్ జిల్లాలోని మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బోర్డ్ స్క్వాడ్ బృందంతనిఖీలో 16 మంది విద్యార్థుల పై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అయ్యాయని అలాగే దర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 9 మంది విద్యార్థులు కాపీ చేస్తుండగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అయ్యాయని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు. అలాగే నిజామాబాద్ పట్టణంలోని హరిచరన్ జూనియర్ కలాశాలలో ఓ విద్యార్థి చీటీలు రాస్తూనీడగా ఫ్లైయింగ్ స్క్వాడ్ పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలిపారు.జిల్లాలో ఈరోజు 95.9 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 46 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలియజేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 34 మంది విద్యార్థుల పై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు.జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ 4 కళాశాలలు, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ రవికుమార్, శ్రీ రజియుద్ధిన్ అస్లాం, శ్రీ దేవరామ్ లు 8 పరీక్ష కేంద్రాలను, హై పవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో 6 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్లు 22 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలియజేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు. జిల్లాలో మొత్తం 16,633 మంది విద్యార్థులకు గాను 16,136 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని అన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




రాజంపేట కామారెడ్డి మార్చ్ 12 లోకం తీరు జిల్లాలోని రాజంపేట మండలం ఆర్గొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మంచిగా చదువుకొని, మంచి మార్కులు సాధించి మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిఈటి భాస్కర్ రెడ్డి, జగన్నాథ శర్మ , బాల్ రెడ్డి, వెంకట్ , వెంకటేష్, బల్ల శ్రీనివాస్, సరస్వతి, జ్యోతి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ బాల నరసింహులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవాలాల్ గిరిజనుల జాతికి ఆదర్శం

- సేవాలాల్ కు చిన్నతనం నుండే సేవా గుణం
- సేవాలాల్ ప్రజల మేలు కోసం ఉద్యమాలు చేశారు.
- ఆదర్శవంతమైన జీవితం అందరికీ పంచారు.
- సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు







కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 లోకం తీరులంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్,లంబాడీలకు సేవాలాల్ చూపిన మార్గం ఆదర్శం స్ఫూర్తిదాయకం కావాలని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించిన సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేకంగా నిర్వహించిన భోగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మార్గంలో నడుస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథకంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎమ్మెల్యే అన్నారు.సంచార జాతులుగా తిరుగుతూ పాలకులకు బానిసలుగా వెట్టి చాకిరి గురైయిన లంబాడీలను ఐక్యం చేయడంలో సేవాలాల్ చేసిన కృషి అనితర సాధ్యమన్నారు. సంచర జీవనానికి స్వస్తి పలికేల తండాలను నివాసాలుగా ఏర్పాటు చేసుకొని బానిస బతుకులకు విముక్తి కల్పించిన మహా నేత సేవాలాల్ అని కొనియాడారు. మూఢనమ్మకాలు, అజ్ఞానం మద్యపానంపై చైతన్య పరుస్తూ లంబాడి జాతికి యుగ పురుషుడిగా ఆరాధ్యదైవంగా వెలుగొందడని అన్నారు. యువత చెడు వ్యాసాలకు దూరంగా ఉండి భక్తి మార్గంలో పయనించాలన్నారు. తండాలలో సీసీ రోడ్డు, విద్యుత్, త్రాగునీరు,ఎలా ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలన్నారు.ఎల్లారెడ్డి గిరిజన బాలిక సంక్షేమ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.9లక్షల90వేల మంజూరు చేశారు. బంజారుల అభివృద్ధితో పాటు, అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సేవలల్ జయంతిని ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నేనావత్ బద్యా నాయక్ మాట్లాడుతూ..సేవాలాల్ మహారాజ్ అహింసా సిద్ధాంతానికి పునాది వేసి అచరించిచూపారని తెలిపారు. బంజారాలు అనాడు రాజుల కాలం నుండి బ్రిటీష్కాలం వరకు అయా రాజ్యాలకు అవసరమైనయుద్ధ సామాగ్రిని చేరవేస్తూసంచార జీవనం సాగిస్తూ ఉండే వారని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బోధనల వల్ల బంజారా జాతిపురోగమించడానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మన్నే ప్రభాకర్, జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బద్యానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పవర్ యశ్వంత్ రావు, వివిధ మండలాల తహసీల్దార్లు,ఎంపీడీలు,జడ్పీటీసీలు, వివిధ మండలాల బంజారా సంఘం అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం మరి ఎక్కడ అమ్మద్దు మాకే అమ్మాలి మేమే కొంటాం...?

- పోషకాల రేషన్ పక్కా పరేషాన్
- పక్కదారి పడుతున్న రేషన్ బియం
- ఇంటి దొంగనైనా ఈశ్వరుడు పట్టలేడు నానుడి..?
- మరో ఎక్కడ బియ్యం అమ్మకండి మేమే కొంటాం?
- ఆ మండలంలో జరుగుతున్న తతంగం
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సివిల్ సప్ల








కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 12 లోకం తీరుబడుగు బలహీనవర్గాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పేద ప్రజలకు ఉచిత బియ్యాన్ని అందించాలని సదుద్దేశంతోబలహీన వర్గాల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. రీసైక్లింగ్తో కొందరు మిల్లర్లు కోట్లలో వ్యాపారం సాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో కాసులు కురిపిస్తున్న దందాను చూసి కొత్తగా రేషన్ డీలర్ లు పుట్టుకొస్తున్నారు.

**పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం :** జిల్లాలో కాసులు కురిపిస్తున్న దందాను చూసి కొత్తగా రేషన్ డీలర్లు ఆశకు హద్దులు లేవు అన్నట్టు మాకేం తక్కువ అనే రీతిలో అవతారం ఎత్తారు. కొత్తగా ఈమధ్య కొత్త తరహాలో పుట్టుకొస్తున్నరు . కొవిడ్ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా బియ్యాన్ని అందించిన సమయంలో నుండి బియ్యం రీసైక్లింగ్ జోరుగా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యాన్ని కొనసాగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా బియ్యం కలిపి ఈ నెల వరకు ప్రతీ లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తోంది.

**దొడ్డ రకం బియ్యంతో వచ్చిన తంటా...? :** దొడ్డ రకం బియ్యం కావడంతో వాటిని అమ్మడానికి కొందరు లబ్ధిదారులు కూడా మొగ్గ చూపుతున్నారు.రేషన్ బియ్యం గ్రామాలు, పట్టణాల్లో కొనుగోలు చేయడానికి దళారులు పుట్టుకొచ్చారు.10 రూపాయలకు కొనుగోలు చేసి సుమారు 14 నుండి16 రూపాయలవరకుకొనుగోలు చేస్తున్నారు. వాటిని టూ వీలర్ పైన గాని ఫోర్ వీలర్పైనగాని కొనుగోలు చేసిన బియ్యాన్ని అరాస్యంగా తరలిస్తారు.

**ఇదే అదునుగా రేషన్ డీలర్ల కోస మెరుపు..? :** రేషన్ బియ్యం అమ్మడంలో ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ డీలర్లు మాత్రం ఎలక్ట్రానిక్ బయోమెట్రిక్ విధానం అనుసరించి లబ్ధిదారుడు వేలిముద్రలతో సర్వర్ ను అనుసంధానం చేస్తారు. తర్వాతి ఎదురుగా ఉండే బ్లూటూత్ సంబంధిత తూకం కొలిచే పరికరానికి అనుసంధానం చేస్తారు. అక్కడే కుస మెరుపు మొదలవుతుంది. లబ్ధిదారులకు సివిల్ సప్లై సప్లై చేసే తట్టు గోనె సంచి ద్వారా బరువును జోకి బియ్యాన్ని పంపిణీ ఇలా ఒక్కొక్క ట్రాన్సాక్షన్ కి సుమారు 250 నుండి 350 గ్రాముల బియ్యం వరకు మిగులు బాటు జరుగుతుంది. బ్లూటూత్ ఎలక్ట్రానిక్ పరికరం సరిగ్గానే వెయిట్ చేస్తుంది కానీ ఇలా మిగిలిన బియ్యాన్ని, వీటికి తోడు లబ్ధిదారుల నుండి సేకరించిన బియ్యం తో దగ్గరలో ఉండే, సమీపంలో ఉండే రైస్ మిల్లర్లకు గాని, అక్రమ పిడిఎస్ రీసైకిల్ డీలర్లకు అమ్మడంలో ఉత్తమెరుపు. మరోవైపు రేషన్ డీలర్లకే బియ్యాన్ని అందిస్తూ లబ్ధిదారులు నేరుగా డబ్బులు తీసుకుంటున్నారు. జిల్లాలో సేకరించిన పేదల బియ్యం, రైస్మిల్లర్లతో ఏర్పరచుకున్న ఒప్పందాల మేరకు మిల్లు లకు తరలిస్తుండగా మరి కొందరు జిల్లా కేంద్రంలోని బ్రోకర్లకు రహస్యంగా తరలిస్తారు. వాటిని బ్రోకర్లు పౌల్ట్రీ పరిశ్రమలకు ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రేషన్ లబ్ధిదారుల నుంచి రూ.10 నుంచి రూ.12 వరకు కొనుగోలు చేసి వాటిని రీసైక్లింగ్ తో అమ్మి దండిగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతవరకు బాగానే ఉంది.

**రీసైక్లింగ్ పేరుతో మిల్లర్ ల చేతి వాటం..?:** మిల్లర్లకు ప్రభుత్వం కిలో రూ 24 నుండి 28 రూపాయల వరకు చెల్లిస్తోంది. దీంతో మిల్లర్లు ఎక్కువగా రీసైక్లింగ్ వైపు మొగ్గు చూపుతున్నారు. జిల్లాలోని కొందరు మిల్లర్లు దళారులను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. టాస్క్ఫోర్స్ అధికారులు తరచూ బియ్యం పట్టుకుంటున్నా దందా మాత్రం ఆగడం లేదు. పౌర సరఫరాల అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి ? ప్రతీ సంవత్సరం వేల క్వింటాళ్లలో అక్రమ దందా గుట్టు చప్పుడు కాకుండా చాప కింద నీరులా సాగుతోంది.!


**ఆగని అక్రమాలు పట్టుకునే నాథుడే కరువు..?:** జిల్లాలో సుమారుగా 380 రేషన్ దుకాణాలు, 1,80,115 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 4,99,914 మంది లబ్ధిదారులు ఉన్నారు. అంత్యోదయ కార్డులు14500ఉండగా 34,673 మంది లబ్ధిదారులు, ఆహార భద్రత కార్డులు ,1,60,400 ఉండగా 4,65,020 మంది, అన్నపూర్ణ కార్డులు 225 ఉండగా 230 మంది లబ్ధిదారులు ఉన్నారు.అని సమాచారం? వీరికి ప్రతినెల సుమారు 2,80,99,850 కిలోల బియ్యం అవసరంగా అని అలాట్చేస్తున్నారు. కొందరు లబ్ధిదారులు రేషన్ షాప్ లలో తీసుకుంటున్నారు. మరి కొంతమంది ఫింగర్ ప్రింట్ కె పరిమితం కాగా షాప్ లోని డీలర్ లకు అమ్మేస్తున్నా రు. ఇందులో బియ్యం ఎక్కువ శాతం పక్కదారి అనగా నెలసరి సమీపించడంతో స్టాక్ ను దళారులకు పక్కదారి పట్టించడంలో వారు కూడా మెలకువలు నేర్చుకున్నారు అని అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటికే వీరిపై చాలా విమర్శలు ఉన్నాయి. జిల్లాలో నిత్యం బియ్యం పట్టుకుంటున్నా దందా మాత్రం ఆగడం లేదు. ఎందుకంటే ఇంటిదొంగ ఈశ్వరుడే అన్నట్టుగా పట్టుకోలేని పరిస్థితి రేషన్ షాప్ లోని బియ్యం, జేబులో డబ్బులు ఇలా జరుగుతున్నా ఈ తథాంగాన్ని పట్టుకున్న దాఖలాలు కనుమరుగు.ఈ నెలలోనే జిల్లా వ్యాప్తంగా టాస్ఫోర్స్ సిబ్బంది. జిల్లా పౌరసరఫరాల సిద్ధం కొన్ని ప్రయత్నాలు చేసి కొందరిపై కేసు నమోదు చేసిన దాఖలాలు ఉన్నప్పటికీ అక్రమ పిడిఎస్ పై ఆగాని తతంగం. ఆయా మండలాల వారీగా రేషన్ కోట డీలర్లు మాత్రమే ఈ ఘాతుకానికిపాల్పడుతున్నట్టు సమాచారం.

**పోషకాల రేషన్ పక్క పరేషాన్..? :** రేషన్ బియ్యాన్ని ఎక్కువ మంది లబ్ధిదారులు పిండి వంటల క్ ఉపయోగించుకోవడం, దళారులకు అమ్ముకోవడం సాధారణం గా మారింది. ఈ పరిస్థితుల్లో పౌరసరఫరాల శాఖ ప్రత్యేకంగా ఫోర్టిఫైడ్ రైస్ సరఫరాకు శ్రీకారం చుట్టింది. దీనికి తోడుగా గత నెల నుంచి ఆరు కిలోల చొప్పున బియ్యాన్ని అందించనుంది. జిల్లాల్లో బలవర్ధకమైన పోషకాల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ నెలలో సరఫరాలో పోషకాల బియ్యానే అందిస్తున్నారు. పేద ప్రజల్లో పోషకాహార లోపం తలెత్తకుండా బియ్యం ఉపయోగపడుతుంటాయి క్వింటాల్ సాధారణ బియ్యంలో ఒక కిలో పోషకాలతో పాటు ఫర్టి ఫైడ్ రైసును కలుపుతారు. ఐరన్, విటమిన్ బీ 12, బీ1, బీ6, జింక్, పొలిక్యాసిడ్తోపాటు గోధుమలు, మినుములు, పెసర, ఆవాలు, రాగులు, సజ్జలతో కూడిన పొడిని ఇందులో ఉపయోగించనున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రయోగాత్మకంగా రేషన్ బియ్యంలో కూడా మార్పులు తీసుకువస్తున్నా లబ్ధిదారులు మాత్రం వీటిని దళారులకు అమ్ముతున్నారు.

**లైవ్ సీసీ కెమెరాలతో కొత్త మార్పు తీసుకురావాలి.? :** ప్రస్తుతం ఈ దందాపై ప్రభుత్వనిగా తప్పనిసరి. సీసీ ఫుటేజీ ఆధారంగా రేషన్ షాప్ లలో జరుగుతున్నతంగం నీటి సమయానికి షాప్ తెరుస్తున్నారు. షాప్ లో ఎవరెవరు ఉంటున్నారు.షాప్ ఏ సమయంలో మూసి వేస్తున్నారు. బియ్యం వచ్చే సమయం లబ్ధిదారులకు పంపిణీ చేసే ప్రక్రియ అంతా సజావుగా సిసి ఫుటేజ్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక అందే అవకాశం లేకపోలేదు. ఇకనైనా పౌరసరపౌర శాఖ స్పందించి ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మేధావి వర్గం భావిస్తోంది.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ..!








కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 12 లోకం తీరు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హౌస్ ఆఫ్ పార్లమెంట్ కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్ల పై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా స్వీప్ అధికారి వెంకటేష్, జిల్లా ఉపాధి కల్పన అధికారి మధుసూదన్ రావు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ..! ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణరూపొందించాలని, ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి చెకింగ్ నివేదికల సమర్పించాలని, 85 సంవత్సరాల పై వయస్సు గల ఓటర్ల పోలింగ్ పాల్గొనే ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసే పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాల కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ ల పై పూర్తిస్థాయి కంట్రోల్ ఉండాలని, ఎన్నికల ప్రచారాన్ని వ్యక్తం ప్రచురించే ప్రతి ఫ్లెక్సీ కరపత్రాలు ముందస్తుగా మన అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ పై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలను నిరంతరం పరిశీలించాలని, సామాజిక మాధ్యమాలలో వచ్చే అపోహలను ఏర్పాటు కప్పుల నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను సకాలంలో తప్పులు లేకుండా నమోదు చేసి సమర్పించాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలోని ప్రముఖులను గుర్తించి వారిచే ఓటు ప్రాముఖ్యత పై అవగాహన వీడియోలు రూపొందించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాలో ప్రచారం కల్పించాలని అన్నారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమిషన్ మార్గదర్శకల్ల ప్రకారం త్వరగా పరిష్కరించాలని సూచించారు. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల నూతన ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. దివ్యాంగులు ,మహిళలు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్లు, పి.వి.టి.జి (పర్టికులర్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్) సభ్యులందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆయన కలెక్టర్లకు సూచించారు. పోలింగ్ కేంద్రాల లోకేషన్ , పేరు మార్పుల పై అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని , ఓటర్ల సంఖ్య ప్రకారం అవసరమైన మేర అదనపు ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు , ఆక్సిలరీ పరిధిలో ఓటు వేసే ఓటర్లకు ఆహ్వాన పత్రికలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ లో భాగంగా మరణించిన వ్యక్తుల , ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పుల పై ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. విఐపి ల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేవిధంగా చూడాలన్నారు. డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని సూచించారు. ఓటింగ్ శాతం గతంలో తక్కువ అయిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, తక్కువ కావడానికి గల కారణాలను తెలుసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ...!

- ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా కామారెడ్డి మార్చ్ 12 లోకం తీరుఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ల ఆధ్వర్యంలో సింగరాయపల్లి,ఆరేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు వారి మాతృమూర్తి స్వర్గీయ నీల విమల,పప్పుల రాములు,రాజమణి ల జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను,పెన్నులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ పాఠశాలలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని,మానవ జీవితానికి సార్థకత సేవా మార్గంతోనే సాధ్యమని అన్నారు.విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలగిపోతాయని విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలను మేరకు నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంకం బాలకిషన్, ప్రధానోపాధ్యాయులు బైరయ్య,జిత్ లాల్, దేవేందర్ రెడ్డి,శ్రీనివాస్,రాజశేఖర్ రెడ్డి,కొండగ్రెడ్డి,విజయశ్రీ,స్వప్న,చరణ్ సింగ్,శేఖర్ లు పాల్గొనడం జరిగింది.



# సినిమా తీరు

## సృష్టి, స్థితి, లయలతో విశ్వంభర ఎంట్రీ..!




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ఠ దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. చాలా ఏళ్ల తర్వాత చిరంజీవితో కలిసి త్రిష నటిస్తోంది. ఈ సినిమాలో త్రిష డబుల్ రోల్ అనే ప్రచారం జరుగుతోంది. ఆ విషయమై ఇంకా కారిటీ రాకుండానే మరో వార్త ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా ఎంట్రీ సన్నివేశంను అద్భుతమైన గ్రాఫిక్స్ వర్క్ తో విజువల్ వండర్ గా దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడట. సృష్టి, స్థితి, లయ లకు సంబంధించిన కొన్ని ఫాంటసీ సన్నివేశాలు మరియు చిరంజీవి చాలా పవర్ ఫుల్ అని ముందే చూపించే విధంగా సన్నివేశం ఉండబోతుందని లీక్ లు వస్తున్నాయి.దర్శకుడు తనకు వచ్చిన ఈ మెగా ఆఫర్ ను సద్వినియోగం చేసుకుని ఇండస్ట్రీ లో టాప్ దర్శకుల జాబితాలో చేరిపోవాలని భావిస్తున్నాడు. అందుకు తగ్గట్లుగా ప్లాన్ చేస్తున్నాడట. చిరంజీవిని ఫ్యాన్స్ ఎలా చూడాలి అనుకుంటున్నారో అలాగే ఈ సినిమాలో చూడబోతున్నారు అని ఆ మధ్య చెప్పుకొచ్చాడు.యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో ఈ సినిమా భారీ బడ్జెట్ తో రూపొందుతోంది. ఈ ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ సినిమాకు గాను కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నాడు. హిట్లర్ సినిమాలో మాదిరిగా అన్న చెల్లి అనుబంధంకు సంబంధించిన సన్నివేశాలు ఈ సినిమాలో ఉంటాయట. సినిమా భారీ స్టార్ కాస్ట్ తో ఉంటుందని సమాచారం అందుతోంది.

## మహేష్ బాబు.. చరిత్రలోనే ఫస్ట్ టైమ్ ఇలా

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కి ప్రేక్షకుల ముందుకి వచ్చిన చిత్రం గుంటూరు కారం. సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన ఈ మూవీ యావరేజ్ టాక్ తెచ్చుకుంది. కేవలం సూపర్ స్టార్ మహేష్ బాబు ఇమేజ్ తోనే మూవీకి ఆ మాత్రం పాజిటివ్ టాక్ అయిన వచ్చింది. సినిమాలో ఎక్కడగా కూడా త్రివిక్రమ్ మార్క్ డైలాగ్స్, ప్రెజెన్స్ కనిపించలేదని సినీ విశ్లేషకులు అభిమానులు కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ మూవీ రిలీజ్ అయ్యి రెండు నెలలు అవుతోంది. ఓటీటీలో కూడా మూవీ రిలీజ్ అయిపోయింది. డిజిటల్ ఆడియన్స్ ని కొంత వరకు ఈ మూవీ మెప్పించింది. అయితే ఈ సినిమాకి సంబందించిన ఇంటరెస్టింగ్ న్యూస్ ఇప్పుడు ఒకటి తెరపైకి వచ్చింది. గుంటూరు కారం నుంచి ఏడో సాంగ్ ని రిలీజ్ చేయడానికి చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తుందంట.మూవీ రిలీజ్ అయిన రెండు నెలల తర్వాత, ఆడియన్స్ కూడా సినిమా గురించి పూర్తిగా మరిచిపోయిన తర్వాత సాంగ్ ఎందుకు రిలీజ్ చేస్తున్నారనేది క్లారిటీ లేదు. అయితే సినిమా చరిత్రలోనే ఇలా చేయడం మొదటి సారి అనే మాట వినిపిస్తోంది. ఇప్పటి వరకు ఏ ఒక్కరు కూడా మూవీ రిలీజ్ అయ్యి రెండు నెలల తర్వాత సాంగ్స్ రిలీజ్ చేసే ప్రయత్నం చేయలేదు.గుంటూరు కారం సినిమా విషయంలో మాత్రం ఇది సాధ్యం అవుతుంది. దీనిపై చిత్ర యూనిట్ ఏమైనా క్లారిటీ ఇస్తుందా అనేది తెలియాల్సి ఉంది. మూవీ లెంత్ ఎక్కువ కావడంతో షూట్ చేసిన ఒక సాంగ్ ని పక్కన పెట్టారు. దానిని వృధా చేయడం ఇష్టం లేక డిజిటల్ కాపీకి ఆ సాంగ్ ని అదనంగా యాడ్ చేయబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది.మరి ఈ సాంగ్ ఏ మేరకు ఆడియన్స్ ని మెప్పిస్తుంది అనేది వేచి చూడాలి. సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం జక్కన్నతో చేయబోయే సినిమా కోసం రెడీ అవుతున్నాడు. ఇప్పటికే ఒప్పుకున్న కమర్షియల్ యాడ్ షూట్స్ కూడా కంప్లీట్ చేసి మొత్తం మూడేళ్ళ పాటు రాజమౌళి సినిమా కోసం వెచ్చించనున్నాడంట. మూవీలో క్యారెక్టర్ కోసం ప్రత్యేకంగా



సిద్ధం అవుతున్నట్లు ప్రచారం నడుస్తోంది.అలాగే రాజమౌళి సినిమా రేండు భాగాలుగా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా కోసం దాదాపు 1500 కోట్ల బడ్జెట్ ఫిక్స్ చేసే అవకాశం ఉన్నట్లు టాక్. రాజమౌళి ఇప్పటివరకు చేసిన సినిమాలు ఒక లెక్క. రాబోయే మహేష్ సినిమా మరొక లెక్క అనే విధంగా ఉండబోతోంది. ఇక సినిమా రెగ్యులర్ షూటింగ్ కంటే ముందు రెండు నెలల వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు సమాచారం.

## పగటిపూట నిద్ర మిమ్మల్ని ఇబ్బందిపెడుతుందా? అయితే ఇలా చెయ్యండి!!

నిద్ర.. చాలామంది జీవితంలో ఇది అతిపెద్ద సమస్య. రాత్రిపూట నిద్రపోకపోవడం కొంతమంది సమస్య అయితే, పట్టపగలు విపరీతమైన నిద్ర వస్తూ ఉ ఒడడం మరికొంతమంది సమస్య. పగటిపూట నిద్ర రావడం అనేది ప్రస్తుతం చాలామంది ఫేస్ చేస్తున్న ప్రధాన సమస్య. అయితే పగటిపూట నిద్ర ఏమాత్రం మంచిది కాదని వైద్య నిపుణులు చెప్తున్నారు. పగటిపూట నిద్రపోతే పనిచేయాలని అనిపించకపోవడం మాత్రమే కాకుండా, మీ ఉత్పాదక శక్తి కూడా దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి పగటిపూట పనిచేస్తున్న సమయంలో విపరీతమైన నిద్ర వస్తుంది. దీంతో వారు వారు చేసే ముఖ్యమైన పనిని పూర్తి చేయడానికి చాలా ఇబ్బందిని ఎదుర్కొంటారు. అయితే ఇలాంటి సమస్యను ఫేస్ చేస్తున్నవారు కొన్ని చిట్కాలను పాటిస్తే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ పగటి నిద్ర నుంచి ఉపశమనం ఇచ్చే ఆ చర్యలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది రాత్రి సమయంలో ఎక్కువగా మెలకువగా ఉండి పగటిపూట నిద్రపోతూ ఉంటారు. అలా నిద్రపోయే వారిలో స్లీపింగ్ సైకిల్ చెడిపోతుంది. స్లీపింగ్ సైకిల్ చెడిపోతే శారీరకంగానూ అనేక రుగ్మతలు వస్తాయి. సదరు వ్యక్తుల మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కాబట్టి పగటిపూట నిద్రను నివారించడానికి ముందు రాత్రి పూట నిద్రపోయే సమయాన్ని సెట్ చేసుకోవాలి. రాత్రి 7 నుండి 8 గంటల పాటు నిద్ర పోతే పగటిపూట నిద్ర సమస్య రాదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఇక పగటిపూట నిద్రకు అలవాటు పడితే కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, నిద్ర వచ్చినట్టు అనిపిస్తే పదినిమిషాలపాటు నడక మిమ్మల్ని శక్తివంతం చేస్తుందని, నిద్ర పోకుండా ఆపుతుంది అని చెబుతున్నారు. అప్పటికి కూడా మిమ్మల్ని నిద్ర దేవత ఆవహిస్తుంటే ఒక గంట సేపు నిద్రపోయి ఆపై మళ్ళీ ఫ్రెష్ గా లేచి పని చేసుకోవాలని సూచిస్తున్నారు. రాత్రిపూట నిద్రపోకపోతేనే పగటిపూట నిద్ర వస్తుందని, ఈ సమస్య ఉత్పన్నం కాకుండా ఉండాలంటే రాత్రి నిద్రపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని చెబుతున్నారు. ఏపీకి మళ్లీ జగనే సీఎం రాత్రి నిద్ర పోకుంటే పగలంతా బద్ధకంగా నిద్ర వస్తున్నట్టుగా, సోమరితనంగా అనిపిస్తుందని చెబుతున్నారు. పగటిపూట ఎక్కువగా మంచం మీద పడుకోవడం మానుకోవాలని, అప్పుడు పగటిపూట నిద్ర రాకుండా ఉంటుందని చెబుతున్నారు. ఏదిఏమైనా రాత్రి నిద్ర మనిషి జీవితంలో కీలకమైన భాగమని పదే పదే చెబుతున్నారు వైద్యనిపుణులు.



## ఊపిరితిత్తులను శుభ్రం చేసే ఆహారాలు.. తప్పక తినండి!!

చాలామంది ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు ఊపిరితిత్తులను శుభ్రపరుచుకోవాలి అంటే కొన్ని రకాల పదార్థాలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. కొన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేసినట్టే, కొన్ని రకాల ఇంట్లో ఉపయోగించే ఆయుర్వేద పదార్థాలు కూడా మేలు చేస్తాయి. ఊపిరితిత్తులను శుభ్రపరిచే ఆహారాలలో తేనె చాలా ముఖ్యమైనది. తేనే ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది. తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉ ంచుతాయి. అందుకే ప్రతిరోజు ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం ఒక స్పూన్ తేనెను క్రమం తప్పకుండా తీసుకుంటే మంచిది. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ అంతేకాదు పసుపు కూడా ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ఊపిరితిత్తులను శుభ్రం చేసే క్రమంలో పచ్చి పసుపును వాడడం ఎంతో మంచిది అని చెబుతున్నారు. పచ్చి పసుపు కొమ్మును నమిలి తినినా, లేక పచ్చి పసుపును దంచి పాలల్లో కలుపుకొని తాగినా మంచి ఫలితం ఉంటుంది. దీనివల్ల ఊపిరితిత్తులు శుభ్రపడతాయి అని



చెబుతున్నారు. ఇక పచ్చి పసుపును వారానికి మూడు నాలుగు సార్లు తింటే సరిపోతుందని, ఇది శ్వాసకోశ సంబంధమైన సమస్యలను తగ్గించడానికి సహజంగా పనిచేసే నివారిణి అని చెబుతున్నారు. అంతేకాదు పసుపు రోగనిరోధక శక్తిని కూడా పెంపొందిస్తుందని చెబుతున్నారు.

## టైటానిక్ సరసన ఆర్ ఆర్ ఆర్ ఎలా సాధ్యమంటే?

'టైటానిక్'..'మిషన్ ఇంపాజిబుల్'..' జాన్విక్'..'ది మ్యాట్రిక్స్'..'హరాల్డ్ లాయిడ్' లాంటి ప్రఖ్యాత హాలీవుడ్ చిత్రాల సరసన భారతీయ చిత్రం..తెలుగు సినిమా 'ఆర్ ఆర్ ఆర్' నిలిచింది అన్న సంగతి ఎంత మంది కి తెలుసు? ఆస్కార్ అవార్డు అందుకున్నా మళ్లీ ఆస్కార్ పై ఆర్ ఆర్ ఆర్ నిలిచింది? అన్నది ఎంత మంది గుర్తించారు? అవును ఆస్కార్ గెలుచుకున్న ఆర్ ఆర్ ఆర్ ఈ ఏడాది ఆస్కార్ వేడుకల్లోనూ తళుక్కు మంది.సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు రూపొందించే స్టంట్ మాస్టర్ల గొప్పతనాన్ని తెలియజేస్తూ డాల్బీ థియేటర్లో ఓ వీడియోని ప్రదర్శించారు. అందులో చార్లీ చాప్లిన్ నటించిన 'హరాల్డ్ లాయిడ్'.. 'టైటానిక్' ఇంకా పైన చెప్పిన సినిమాలన్నింటితో పాటు 'ఆర్ ఆర్ ఆర్' చిత్రం కూడా ఉంది. 'ఆర్ ఆర్ ఆర్' సినిమా లోని యాక్షన్ సన్నివేశాల్ని కూడా ఈ వీడియోలో జత చేయడం విశేషం. ఇంకా విక్ డ్ విభాగంలోని 'ఆర్ ఆర్ ఆర్' లోని 'నాటు నాటు' పాటని కూడా ప్రదర్శించారు. దీంతో ఆర్ ఆర్ ఆర్ కి మరోసారి ఆస్కార్ వేదికపై అరుదైన గౌరవం దక్కినట్లు అయింది.ఇంతవరకూ ఏ భారతీయ సినిమాకి ఈ అవకాశం రాలేదు. కేవలం నామిషన్ల వరకూ వెళ్లి వెనక్కి రావడం తప్ప ఇంతటి గొప్ప స్థానం ఏ సినిమాకి దక్కలేదు. గత ఏడాది ఆస్కార్ అందుకున్న నాటు నాటు పాటకు మరుసటి ఏడాది కూడా ప్రదర్శించడం అంటే సామాన్య విషయం కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఆసినిమాకి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటే తప్ప సాధ్యం కానిది. ఆస్కార్ అవార్డు కంటే ముందే 'ఆర్ ఆర్ ఆర్' పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ లో సంచలనమైంది.ఓటీటీ ద్వారా పాన్ వరల్డ్ లో 'ఆర్ ఆర్ ఆర్' సక్సెస్ సాధించంతోనే ఇది సాధ్యమైంది. అలాగే హాలీవుడ్ లెజెండరీ డైరెక్టర్ జెమ్స్ కామెరాన్ లాంటి వాళ్లు 'ఆర్ ఆర్ ఆర్' ని ఆకాశానికి ఎత్తడం కూడా ఈ ఖ్యాతికి కారణమైంది. ఈ సందర్భంగా 'ఆర్ ఆర్ ఆర్' బృందం సంతోషం వ్యక్తం చేసింది.

## అందానికే మరో అందం....



## సందీప్ కిషన్.. అనుకున్నట్లే ధమాకా కాంబో!

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్.. ఇటీవల ఊరు పేరు భైరవకోన మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఎప్పటి నుంచో హిట్ కోసం ఎదురుచూస్తున్న ఈ కుర్ర హీరోకి లేటెస్ట్ గా దక్కింది. వీఐ ఆనంద్ తెరకెక్కించిన ఈ సినిమాకు మిక్స్ డ్ టాక్ వచ్చినా.. థియేటర్లు మాత్రం హౌస్ ఫుల్ అయ్యాయి. వసూళ్లు కూడా బాగానే వచ్చాయి. ప్రస్తుతం ఓటీటీలో ఈ సినిమా అదరగొడుతోంది.అయితే సినిమాల విషయంలో ఆచితూచి అడుగులేసే



సందీప్ కిషన్.. ఇటు టాలీవుడ్ తో పాటు మిగతా భాషల చిత్రాల్లో క్యామియో రోల్స్ చేస్తున్నారు. ధనుష్ కెప్టెన్ మిల్లర్ లో తన నటనతో అదరగొట్టారు. ప్రస్తుతం ఈ యంగ్ హీరో మంచి లైనప్ ను సెట్ చేసుకున్నారు. మాయావన్-2 సినిమా షూటింగ్ ను పూర్తి చేస్తున్నారు. తెలుగు, తమిళంలో ద్విభాషా చిత్రంగా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతోంది.తాజాగా సందీప్ కిషన్ కొత్త సినిమా అనౌన్స్మెంట్ వచ్చింది. ధమాకా మూవీ దర్శకుడు నక్కిన త్రినాథరావు డైరెక్షన్ లో సినిమా చేయనున్నట్లు వస్తున్న వార్తలు నిజమయ్యాయి. సందీప్ కిషన్ కెరీర్ లో ల్యాండ్ మార్క్ 30వ చిత్రంగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన మంగళవారం వచ్చింది. ఈ మూవీని ఏకే ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మించనున్నాయి.సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి వరుస హిట్ల తర్వాత హ్యాట్రిక్ హిట్ సాధించడానికి ఈ రెండు ప్రొడక్షన్ హౌస్ లు మళ్లీ జతకట్టాయి. ఇక త్రినాధ రావు నక్కిన, ప్రసన్న కుమార్ బెజవాడది సక్సెస్ కాంబోనే. ఇప్పటికే వీరిద్దరు కలిసి ధమాకా సహా అనేక బ్లాక్ బస్టర్ లను అందించారు. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కనున్న సాఐ30కి ప్రసన్న కుమార్ కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్ లను అందించనున్నారు.విభిన్నమైన కాన్సెప్టులతో అలరించే సందీప్ కిషన్ తన ల్యాండ్ మార్క్ మూవీలో నెవ్వర్ బిఫోర్ పాత్రలో కనిపించనున్నారు. హైక్వాలిటీ ప్రొడక్షన్, టెక్నాలజీ తో భారీ స్థాయిలో రూపొందనున్న ఈ సినిమాలో త్రినాథరావు నక్కిన, ప్రసన్న మార్క్ ఎంటర్టైన్మెంట్ పక్కాగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటుల వివరాలను త్వరలో ప్రకటించనున్నారు మేకర్స్.

## ధోనీ వారసుడు ఎవరు?.. సీఎస్కే సమాధానమిదే..!



ఐపీఎల్‌లో తిరుగులేని చెన్నై సూపర్ కింగ్స్17వ సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా అడుగు పెట్టనుంది. ఆ జట్టుకు ఐదు ట్రోఫీలు అందించిన మహేంద్ర సింగ్ ధోనీ కి బహుశా ఇదే ఆఖరి సీజన్ కావొచ్చు. దాంతో, 'చెన్నై భావి కెప్టెన్ ఎవరు?' అనే చర్చ అభిమానుల్లో మొదలైంది. ఒక రోజు క్రిత సీఎస్కే మాజీ ఆటగాడు అంబటి రాయుడుఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రోహిత్ శర్మను ఎల్లో జెర్సీలో చూడాలని ఉంద'ని అతడు అన్నాడు. దాంతో, 'ధోనీ వారసుడు ఎవరు?' అనే ప్రశ్నకు ఫుల్‌స్టాప్ పెట్టాలని సీఎస్కే నిర్ణయించుకుంది.తాజాగా చెన్నై ఫ్రాంచైజీ సీఈఓ కాశీ విశ్వనాథన్ ఒక యూట్యూబ్ షోలో మాట్లాడుతూ.. 'ధోనీ తర్వాత కెప్టెన్ ఎవరు? అనే విషయమై చర్చిస్తున్నాం. అయితే.. చెన్నై భావి సారథి ఎవరు? అనే విషయమై మా యజమాని ఎన్ శ్రీనివాసన్ ఒక మేసెజ్ ఇచ్చాడు' అని వెల్లడించాడు.'అవును.. సీఎస్కే కొత్త కెప్టెన్ గురించి అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. ఈ సమయంలో మా ఓనర్ శ్రీనివాసన్ స్పష్టంగా ఒకటే చెప్పాడు. సకెప్టెన్, వైస్ కెప్టెన్ ఎవరు? అనే విషయాలు మాట్లాడొద్దు. ఆ అంశాన్ని కెప్టెన్, కోచ్‌లకు వదిలేద్దాం. వాళ్లు నిర్ణయం తీసుకొని నాకు చెప్తారు. ఆ మెసేజ్‌ను నేను మీ అందరికీ వెల్లడిస్తాను. అప్పటివరకూ అందరం మౌనంగా ఉందాం' అని శ్రీనివాసన్ అన్నారని విశ్వనాథన్ చెప్పుకొచ్చాడు.జడేజాకు చాన్స్ ఉందా..?ధోనీ తర్వాత చెన్నై జట్టులో అనుభవజ్ఞుడు ఎవరంటే అది రవీంద్ర జడేజానే. ఆల్‌రౌండర్‌గా చెన్నై విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న జడ్డూ.. నిరుడు ఫైనల్లో ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో జట్టుకు ఐదో ట్రోఫీ అందించాడు. దాంతో, సీఎస్కే భావి కెప్టెన్‌గా అతడే సరైనోడు అని కొందరు అంటున్నారు. కానీ, 2022లో జడేజా సారథిగా విఫలమయ్యాడు. దాంతో, మేనేజ్‌మెంట్ మళ్లీ ధోనీకే పగ్గాలు అప్పగించింది.అయితే.. 17వ సీజన్‌తో మహీ భాయ్ రిటైర్మెంట్ ప్రకటించే చాన్స్ ఉంది. మరి సారథిగా జడేజాకు అవకాశం దక్కేనా? లేదంటే కుర్రాడు



రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీ ఇస్తారా? అని అభిమానులు జోరుగా చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా 2024 ఎడిషన్ తర్వాతే సీఎస్కే యాజమాన్యం కొత్త కెప్టెన్ పేరు ప్రకటిస్తారని సమాచారం. ఐపీఎల్ 17వ సీజన్‌లో ధోనీ సేన టైటిల్ ఫేవరెట్‌గా అడుగుపెట్టనుంది. మార్చి 22న జరిగే తొలి పోరులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో సీఎస్కే తలపడనుంది.

## కోహ్లి.. నువ్వు వరల్డ్ కప్ ఆడొద్దు..! విరాట్‌కు నచ్చజెప్పే పనిలో చీఫ్ సెలక్టర్..

ఈ ఏడాది జూన్‌లో అమెరికా, వెస్టి?ండీస్‌లు సంయుక్తంగా నిర్వహించనున్న టీ20 వరల్డ్ కప్‌కు ముందే భారత జట్టుకు భారీ షాక్ తప్పేట్టు లేదు. స్టార్ బ్యాటర్, ప్రపంచంలోని ఏ పిచ్‌పై అయినా పరుగులు రాబట్టే రన్ మిషీన్ విరాట్ కోహ్లిని టీ20 వరల్డ్ కప్‌లో పక్కనబెట్టనున్నట్టు పుకార్లు షికారుచేస్తున్నాయి. ఈ మేరకు బీసీసీఐ ఇప్పటికే పని ప్రారంభించిందని, అతడిని స్వచ్ఛందంగా తప్పుకునేలా చేసేందుకు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌కు పని అప్పజెప్పినట్టూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.2022లో ఆస్ట్రేలియా వేదికగా ముగిసిన టీ20 వరల్డ్ కప్ తర్వాత సుమారు ఏడాదిన్నర తర్వాత కోహ్లి.. ఇటీవలే ఆఫ్గనిస్తాన్‌తో స్వదేశంలో జరిగిన టీ20 సిరీస్‌లో ఆడాడు. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్న కోహ్లి.. రాబోయే పొట్టి ప్రపంచకప్ కూడా ఆడనున్నాడని చాలాకాలంగా వార్తలు వస్తున్నా బీసీసీఐ మాత్రం అతడిని పక్కనబెట్టాలని చూస్తున్నట్టు ప్రముఖ ఆంగ్ల పత్రిక టెలిగ్రాఫ్ ఒక కథనం వెల్లడించింది.టీ20 వరల్డ్ కప్ జరుగబోయే యూఎస్/వెస్టిండీస్ పిచ్‌లు కోహ్లి బ్యాటింగ్ శైలికి అనుకూలంగా ఉండవని, అందుకే ఈ మెగా టోర్నీలో రన్ మిషీన్‌ను పక్కనబెట్టాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. టెస్టులు, వన్డేలలో కోహ్లి నిలకడ, ఆటతీరుపై ఎవరికీ ఎలాంటి సమస్యా లేకపోయినా పొట్టి ఫార్మాట్‌లో మాత్రం కోహ్లి స్ట్రైక్ రేట్ ఆశాజనకంగా లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని సమాచారం. ఆరంభంలో నెమ్మదిగా ఆడుతూ క్రీజులో కుదురుకున్నాక గానీ బ్యాట్ ఝుళిపించని కోహ్లి ఆటతీరు యూఎస్-విండీస్ పిచ్‌లకు నప్పదని అందుకే అతడిని తప్పించి యువ ఆటగాళ్లను ఆడించాలని సెలక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. దీనిపై అజిత్ అగార్కర్.. త్వరలోనే కోహ్లిని కలిసి అతడిని ఒప్పించనున్నట్టు సమాచారం.కోహ్లి టీ20 వరల్డ్ కప్‌కు మిస్ అయితే అది భారత జట్టుతో పాటు అతడి ఐసీసీ ట్రోఫీ కలకూ ఎండ్ కార్డ్ పడ్డట్టే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.